కథానాయకత్వం

జీవితం చాటున

స్టేషన్లో రైలుదిగి జట్కాబండిలో కూర్చున్నాను జట్కా కదిలింది విశ్వనాథం యిల్లు స్టేషన్కి ఎంతోదూరం లేదుకూడా తిరిగి అయిదు దీర్ఘవర్షాలకి మళ్లీ ఆ వూరు వచ్చాను మొన్న వేసంగిలో విశ్వనాథం పెళ్లికి అసలు ఆ వూరు వెళ్లవలసింది రమ్మని మరీ మరీ కోరుతూ, శుభలేఖతోసహా తిను ఒక ఉత్తరంకూడా రాశాడు కాని పరిస్థితులవల్ల వెళ్లలేకపోయాను తన పెళ్లికి రాలేదని విశ్వనాథం మనస్సులో ఏకమయినా బాధపడతాడేమో? ఇంతకీ విశ్వనాథం భార్య ఎటువంటిదో? అన్నివిషయాల్లోనూ వాడితో సమానమైన కాపురం సంస్కారం ఉంటేనేగాని వాడు పెళ్లే చేసుకోడు మరి విశ్వనాథం ఇన్నాళ్లూ ఊరుకుని, చూచి, చూచి, ఈవాటికి పెళ్లి చేసుకున్న పిల్ల ఎలా ఉంటుంది? బాగా అందమైనదీ, తెలివి తేటలుగలదీ. ఇవి రెండేగాక, బుద్ధిలోనూ, ప్రవర్తనలోనూ, జీవితాన్నీ, అర్థంచేసుకుని, బ్రతికడంలోనూ, ఇందుమించు తన భావాలతో యేకీభవించగలది అయితేనేగాని విశ్వనాథం ఏ పిల్లనీ చేసుకోడు. అదిమాత్రం నిజం. చిన్నప్పుడు నేనూ విశ్వనాథం, మా జీవితాన్ని ఎంత హాయిగా గడిపాం? జీవితంలో తిరిగి రానటువంటి అమూల్యమైన విద్యార్థి జీవితం యెంతటి మనోత్తరకుయినది? విశ్వనాథానికి నేనంటే పంచప్రాణాలూనూ, విశ్వనాథం అంటే నాకు అదేదో తెలియని ఆనందం చదువుకోనేటప్పుడు ఒక కంచాన తిని ఒక మంచాన పడుకొనేవాళ్లం. మా ఇద్దరి హృదయాల్లోనూ రహస్యాలు ఏమీ ఉండేవికావు అప్పుడే, మాట్లాడి భవిష్యత్తుమనుగురించీ, చదువు పూర్తయాక, ఎలాంటి పిల్లల్ని పెళ్లి చేసుకోవాలనీ, ఏ ఉద్యోగంచేస్తే, జీవితం సుఖంగాఉంటుందనీ, మొదలైన విషయాలన్నీ చర్చించేవాళ్ళం. విశ్వనాథం, తను చేసుకోబోయే పిల్ల లక్షణాలనుగురించి చెప్పేవాడు. ఒకే! చలపతీ! భార్య అంటే పూర్తిగా గాళ్ళ పోయినా, ఇంచుమించు తన భావాల్తో ఏకీభవించగలదై ఉండాలి కాస్తో కూస్తో, చదువూ, సంస్కారమూ ఇన్నింటినీమించి, భర్త హృదయం, స్వభావాలూ, చక్కగా అర్థంచేసుకుని, అతని అడుగుజాడల్లో తమ పడగలం. పేర్పిరితనంకలదై యుండాలి ఇందెందుకు అమెముఖం చూస్తే నేకట్టుకున్న వాడికి ఆకలిదప్పు లుండనూడదు. అటువంటి పిల్లలు ఏదృష్టవంతులకోతప్ప చాలా అరుదుగా లభిస్తారు.

అనేవాడు. మరినువ్వో? అని అడిగేవాడు విశ్వనాథం. వాళ్లా? నేను చేసుకోబోయే అమ్మాయి, మంచి ఉన్నతభావాలు కలదిగా ఉండాలి కవి హృదయం అర్థం చేసుకొని, కళాభార్యగా జీవించగల ఓర్పుకలది అయి ఉండాలి అంటే, ఆపూటకు ఇంట్లో తిండానికి గుప్పెడు గింజలు లేకపోయినా, భర్త కవి శాస్త్రసంగంలో నిమగ్నుడై యున్నప్పుడు అతని విశ్రాంతికు భంగం కలిగించదుకూడు అటువంటి ఓర్పుకలదీ, కాస్తోకూస్తో సంగీత జ్ఞానంకలిగి, హాయిగాపాడి భర్తను ఆనందింపజేయగలదీ అయివుండాలి- అనేవాణ్ణి నేను - విశ్వనాథం పక్కున నవ్వి, వయం, ఇంకా, సినీమాస్టార్ అయి ఉండాలి అన్నాడు కాపు అనేవాడు అలాంటిది, విశ్వనాథమూ నేనూ విడిపోయి అయిదు సంవత్సరాలయింది నేను చదువుమానేసిన మరుక్షణంలో పెళ్లి చేసేసుకున్నాను పెళ్ళయితే చేసుకున్నానుగాని, నేనూ హించిన, కలగన్న, భార్యకీ, ఈమెకీ, ఎక్కడా పోలికలేదు-నాకు కావలసిన గుణాలుగాని, భావాలుకాని, ఎక్కడా ఏకీభావం లోనూలేవు-అన్నింటికంటె ముఖ్యంగా నాకు కావలసిన, ఆర్పు, అన్నది మా అవిడలో అసలే లేదు. పోపులో! ఆవాలుగాకే అయి పోయాయా పోపులడబ్బాతో, ఫుట్ బాల్, ఆడిందన్నమాటే?

కాఫీకుండ అయిపోయిందంటే, కాఫీ డబ్బా, ఆవేళ జాలుగాదు సాట్టలు పడిందన్నమాటే? ఇంట్లో ఎప్పటి కేవస్తువు అయిపోయిందీ, జాగ్రత్తగా చూసి, ఆ యా, ఆ వస్తువులు నిండిందాకలసిన డ్యూటీనాది ఏ వస్తువూ పూర్తిగా నిండుకోనూడదు ఇలానా వస్తువు అయిపోయిందనేనా చెప్పరు. నేనే ఎప్పటి కేవస్తువు అయిపోయిందో గ్రహించి, ఆ యా లోటులను భర్తీ చెయ్యాలి. ఇక ఉపవాసాలూ, వ్రతాలూ, తులసిపూజలూ, వీటిల్లో అవిడగారికి ఎక్కువ నమ్మకం. ఈ పిచ్చి నమ్మకాలవల్ల ఒక్కొక్కప్పుడు నా తల ప్రాణం తోకకువచ్చేది ప్రతిభావారి లక్ష్మమ్మ తెరమీద ప్రత్యక్షమై ఆంధ్రవారీలోకంలో అద్భుతమైన సంచలనం కలిగించడంతో, మా అవిడకి తులసిపూజలు ఎక్కువయాయి. అవిడ నిర్గయించినటయింటేబిల్ ప్రకారం, పడక నుండి లేవడం, స్నానంచెయ్యడం, భోంచెయ్యడం, ఆఫీసుకుపోవడం, తిరిగిరావటం, అన్నీ జరగాలి ఒక్కనియమం అలవ్యమైనా, ఏదైనా అవాంతరంవల్ల ఆపని జరక్కపోయినా, ఆ వేళ ఇంటి పెంకులు ఎగిరాయన్న రూపే. నేనుగాని గట్టిగా ఏమైనా మాట్లాడేనా, అవిడకి తిమిదనీళ్ళకుండవజ్రాయుధం లాప్రయోగిస్తుంది. ఖుడిఖుడిదీర్ఘాలూ, వీరులతో ప్రారంభించి, తెల్లవార్లూ ఏడవటంతో, పరుపూ, తలగడా, గూడా పూర్తిగా తడిసిపోవడం జరుగుతుంది \

ఎం చెయ్యగలం? తక్కారణంగా ఆమెగారికి దాపోహం అయాను ఇంట్లోకి రాగానే, అవిడ నొక్కా విప్పమంటే, విప్పడం, మూసెయ్యమంటేమూసెయ్యడం, క్రింద తియారయాను. ఏం చెయ్యమంటారు? పెళ్లికి తొందరపడ్డందుకు కలిగిన ఫలితం? వా లాంటి అభాగ్యులు చాలామంది ఉంటారు

ఇంతకీ విశ్వనాథం ఎలాంటి పిల్లని చేసుకున్నాడో? వాడెప్పుడూ అదృష్టవంతుడే వాడు వాలా తొందరపడలేదు పెళ్లికి వాడే తొందరపడ్డాడుంటే ఏవాడో అయేది పెళ్లి వాడికి నాకు పెళ్ళయిన అయిదేళ్ళకి వాడు మొన్న మొన్న పెళ్లి చేసుకున్నాడు ఎంతో అద్భుతమైనపిల్ల అయివుంటుంది? అన్ని విషయాల్లోనూ పూర్తిగా వాడితో ఏకీభవించగలదీ, వాడికివితాన్ని, పుష్పిత నందనవనం చేయగలదీ, అయివుంటుంది నిజంగా వాడి జీవితం ఎంతో కాంతివంతంగా ఉంటుంది! మనవుడికి కావలసినదంతకన్న యేముంది? వాడిపెళ్లికి అసలు వెళ్లాం అనుకుని వెళ్ళలేకపోయాను. ఇన్నాళ్లకు వాణ్ణిమాటే అవకాశం కలిగింది, పెళ్లగానే ఏమని పలకరించాలి? పెళ్లి! రాలేదేమిరా? అంటే ఏమని సమాధానం చెప్పాలి? అలోచిస్తూండగానే బండి విశ్వనాథం ఇంటిముందు ఆగింది

బండిలోంచిదిగి గబగబా మెట్లెక్కి వసవలో! వెళ్ళాను. వసవలో లోపల తలుపులు వేసి ఉన్నాయ్ అక్కడే ఒక కుర్చీలో కూలబడ్డాను గోడనున్న పటాలకేసి చూస్తూ ఒక్క విశ్వం? అని గట్టిగా పిలవాను, రెండు సార్లు పిలిచాను చానీది కాబోలు లోపల్నుంచి వచ్చి, బాబుగారు తలంటి పోసుకుంటున్నారు అయిపోయింది. ఇప్పుడే ఒక్కరు కూర్చోండి బాబూ, అంటూ లోపలికి వెళ్లింది. అలానే కూర్చున్నా ఆలోచిస్తూ, ఇంతల్లోనే ప్రక్క తలుపు కిరుసుని తెరచుకొంది. ఎవరా? అని చూశాను. మేఘాల్లో మెరసిన మెరుపులా, మబ్బులో చంద్రుడిలాగా, అబ్బ ఆముఖం? పోగల్లాంటి ఆకళ్ళూ తీర్చిదిద్దిన ఆ ముఖంలోని వినయభావం? ఆకళ్ళల్లోని సహజ స్వభావం? ఆపెయే విశ్వనాథం భార్య అయివుంటుంది. వసవలో కుర్చీలో కూర్చున్న నన్నుచూసి చటుక్కున లోపలికి వెళ్ళిపోయింది నిజంగా, విశ్వానికి తగిన పిల్ల అనుకున్నాను

ఇంతల్లోనే తుర్వాల్లో తలవాడుచుకుంటూ వచ్చాడు విశ్వనాథం వస్తూనే ఏమోయ్ చలపతీ! ఎమిటీ విశేషం? ఎంతమంచిరోజు అంటూ గభాలున కౌగలించుకొన్నాడు మైమరచిన పవిత్ర స్నేహరసానుభూతితో యిద్దరం క్షణకాలం నిశ్చేష్టత వహించాం అయిదు నిమిషాలుండివిశ్వనాథం అన్నాడు ఎన్నాళ్ళయిందిరా? చలపతీ! నిన్నుచూసి? ఇప్పుడెక్కడుంటున్నావు? విశాఖపట్నంలో నేనా? నువ్వూ భార్యా అన్యోన్యంగా, హాయిగా జీవిస్తున్నారా? ఈ జీవితి పూరంలో సంసారనౌక పాఫీగా పాగిపోతోంది గదా? అన్నాడు. సమాధానంగా చిన్నచిరునవ్వువవ్వాను ఏరోఅలాగున్నావ్? నీముఖంలో యేదో అసంతృప్తి, ఆ వేదనా కనుపిస్తున్నాయ్ అన్నాడు చటుక్కున విశ్వనాథం మరేమీలేదురా? నీపెళ్లికి నువ్వు మరీ మరీ రమ్మని ఉత్తరం వ్రాసినా రాలేకపోయాను. నువ్వు మనస్సులో ఏమయినా అనుకుంటావేమోనని, ..

అదిట్రా దానికేం లేరా? ఏనో అవసరమైన పనులుండి వుంటాయి రాలేక పోయావనుకున్నా మునపట్లా ఎక్కడికి పడితే అక్కడికి, ఎప్పుడుపడితే అప్పుడు పగగత్తడానికి, ఏకాకివి కావుగదా? ఇప్పుడు నీకు పెళ్ళాం, సంసారం, ఇంటిబాధ్యత, ఇంకా ఎన్నో పనులు ఉంటాయి అలాంటప్పుడు నేనుమాత్రం మరోలా ఎలా అనుకుంటానురా.

దానికేంగాని, ఏమేవా పిల్లలా? అన్నాడు చిరునవ్వుతో విశ్వం పిల్లలా? ఇంతవరకూ అటువంటి సూచనలేమీలేవు అన్నాను మీవూరోసారి రావాల్రా వచ్చి మీయింట్లో ఒకవారంరోజు లుండాలి లేకపోతే రోజులని భయపడుతుందేమో మీఆవిడ ఖరలా లేదులే నీభార్య అంటే, అధమం అన్నీ గాళపోయినా కొన్నయినా నీవుద్దేశాలు కలిగేవుంటుంది అన్నాడు విశ్వనాథం- ఇలా మేం మాట్లాడుతుండగానే పదకొండు అయింది లేరా? లేచిస్నానం చెయ్యి లోపలబడ్డించేపారు అన్నాడు విశ్వం లేచాను బబ్బు బిళ్లా, తువ్వాలూ పట్టుకొని నాచెనకాలేవచ్చాడు విశ్వనాథం లాతీయ్యబోతుండగా, అలా కూర్చోరా. ఇంతదూరం ప్రయాణం చేసివచ్చి నువ్వు నీళ్లతోడి ఏం పోసుకుంటావు? వేడినీళ్లు ఉన్నాయి గా? అన్నాడు విశ్వం పబ్బుతో, నేను వొళ్లు రుద్దుకుంటూంటే, కబుర్లుచెపుతూనే, గంగాళం నీళ్లూ పోసేశాడు విశ్వనాథం - నేనంటే వాడికి ఎంతప్రేమ?

స్నానం పూర్తయింది—వంటింట్లో పీటలమీద కూర్చున్నాం — అప్పుడే పప్పూ, కూరలూ, వడ్డన అయింది పళ్లెంతో ఆవిరి వస్తూన్న అన్నం పట్టుకుని విశ్వం భార్యవచ్చింది మొదట శాకంచంలో అన్నం అంతా వడ్డించేసింది చాలు, అన్నట్లుగా చెయ్యి అడ్డం పెట్టి, పరీక్షగా ఆమెను చూడాలనే ముఖం పైకెత్తాను ఏమే చలపతి అంటే-నేను చెప్పేవాణ్ణి పిల్లనిగురించే మా చెడ్డ మంచివాడు మేమిద్దరం కలసి చదువుకొన్నాం నా పంచ ప్రాణాల్లోనూ, ఒకటి వీడిది-అన్నాడు విశ్వం భార్యకేసి చూస్తూ.

చూస్తూ, చూస్తూ, నేను నిర్ఘాంతపోయాను. క్రమంగా నా ముఖకళలు మారిపోయాయి. నేను కంటున్నది కలా? అనుకున్నాను. కలకాదు నిజమే? విశ్వనాథం భార్య పళ్లెంపట్టుకుని వంటింటి వేపు వెడుతోంది - ఆ ప్రయత్నంగా నా దృష్టి ఆమె పాదాలపైపడింది ఒకకాలు పుంటికాలు-పూర్తిగా. ఎడమకాలు మోకాలిదగ్గర్నుంచి చీలమండలదాకా, కుడికాలుకంటె చాలా సన్నంగా, పీలగావుంది పాదం కూడా కొంచెం పీలగానేవుంది. కొంచెం, ఎత్తివేస్తోంది కాలు ఏమిట? ఇన్నాళ్లూ వుండి విశ్వనాథం కుంటిపిల్లను పెళ్లిచేసుకున్నాడా? పంకయంగా, ప్రత్యేకంగా విశ్వం ముఖంలోకి చూశాను.

నా ముఖంలో వచ్చినమార్పూ, పంకయాస్పదమైన నా చూపూ, విశ్వం గ్రహించకపోలేదు - వాడు చిరునవ్వుతో, తరవాత చెప్పాను భోంచెయ్యిముందు అన్నాడు - ఎలాగైతేనేం కొంతిసేపటికి మా భోజనాలయాయి

* * *

సాయంత్రం ఆయగంటలయింది. విశ్వనాథం నేనూ చెరువుగట్టుమీద కూర్చున్నాం ఎదురెదురుగా చల్లని పిల్లగాలి పెల్లిగా సంచారంచేస్తోంది పక్షులు కిలకిలమంటూ గూళ్లల్లో చేరుకుంటున్నాయి విశ్వనాథం

శ్రీ యర్రమిల్లి చలపతిరావు "శ్రీ సత్వవ"

అన్నాడు - మనిద్దరం విడిపోయాక నేను మా మేనమామగారింటికి కాకినాడ వెళ్లిపోయాను ఆ ఏడే వాళ్లు నాకు పెళ్లి చెయ్యాలని ప్రయత్నించారు కాని, నే నే ఇష్టపడలేదు ఇంకా ఒక సంవత్సరమైనా పోతే నేనేగాని అసలువల్లి విషయం తలపెట్టాల్సిన్నాను మామామయ్యగారి ఇంటి ప్రక్క ఓ హయ్యర్ ఎలిమెంటరీస్కూలు హెడ్ మాస్టరు గారిల్లుండేది ఆయన ఎంతో ఉత్తముడు. ఆయన నన్నే 60 రూపాయల జీతం మీదే గంపంత ఆయన కుటుంబం బ్రతికేది ఆయన పెద్ద కొడుకొకడు స్కూలు ఫైనలు చదువుతున్నాడు. అతనికంటె పెద్దది భర్త పోయిన ఒక వెధవప్పగారు అయింట్లోనే ఉండేది, స్కూలు ఫైనలు చదివే సూర్యం తరువాత ఇద్దరూ పెళ్లి అవవలసిన ఆడపిల్లల్తూ, ఇద్దరు మొగపిల్లాడ్లూ మొత్తం ఆరుగురూ అయనా, భార్యా, ఇంత మందీ, ఆయన తెచ్చే అరవైరూపాయల్ల మీదే ఆధారపడి జీవించేవారు నేను వీళ్లతోచనప్పుడల్లా నిశ్చింతి సమయాల్లో ఆ కామేశ్వర్రావుగారింట్లో కూర్చొని బాతాఖానీ కొట్టేవాణ్ణి స్కూలు ఫైనల్ చదివే ఆయన కొడుక్కి నేనంటే ఎంతోగౌరవం. నేను పత్రికల్లో వ్రాసిన కథలను అతడు ఎంతో మెచ్చుకునేవాడు క్రమంగా ఆయింట్లో నాకు చనువు ఎక్కువయింది రోజూ సూర్యం నేనూ, వాళ్ల చెల్లెలు రాధా (చిన్నది) కలసి పేక, కారంసు, ఆడుకొనేవాళ్లం. సూర్యం తరువాతిది, అంటే పెళ్లి అవడానికి సిద్ధంగాఉన్న రాధా మాత్రం ఎప్పుడూ ఇవతలికి వచ్చేదికాదో ఏ పత్రికో, చదువుకుంటూ ఇంట్లోనే ఉండేది ఆమెకు మొగాళ్లంటే ఎంతోసిగ్గు అందులోనూ పెళ్లి అవవలసిన వయస్సులో ఉన్న పిల్ల ఆమెతో మాట్లాడాలని రెండుమూడు సార్లు ప్రయత్నించాను. కాని సమయం చిక్కలేదు ఆమె నేనువ్రాసే కథలు రోజూ ఎంతో శ్రద్ధతో చదువుతున్నట్లు కొన్నాళ్లకు గ్రహించాను ఇంట్లో ఎవరూలేనప్పుడు నేను చనవుగా వెళ్లేవాణ్ణి ఆమెగదిలోంచే, అన్నయ్య ఇంకా రాలేదేగు మీరొస్తే ఉండమని చెప్పాడు కూర్చోండి, అనేది ఓనాడు ఇంట్లో ఎవరూలేని వేళ వెళ్లాను. వాళ్ల నాన్నగారు స్కూలునుంచి యింకా రాలేదు. అమ్మ ఎక్కడికో పొరుగింటికి వెళ్లింది. పిల్లలు కూడా స్కూలునుంచి యెవరూ రాలేదు " నేనొక్కణ్ణే హాల్లోకూర్చున్నాను. గదితలుపులు కొంచెం తెరచి రాధ యివతలికొంగి చూచింది ఆవేళే ఆమెను నేను పరీక్షగా చూసాను మరిఆమె కేపు చూడలేకపోయాను తీరితంలో అంతసిగ్గు ఎప్పుడూ నేను ఎరగను. ఆమె చిరునవ్వుతో, మీరువ్రాసేకథలు చాలా బాగుంటాయండీ! నేను మీకథలు ఎప్పుడూ చదువుతోంటాను. ఇంకా మీదగ్గర ఏవేవా పత్రికలుంటే యివ్వరూ? అంది ఆనందం పట్టలేకపోయాను. సిగ్గుతోఅలాగే, పాయింత్రం సూర్యానికిస్తారండి అన్నాను ఇంతలోనే సూర్యంవచ్చాడు. ఎంతసేపయిందండీ వచ్చి రండి. అలా పార్కువైపు పోదాం అన్నాడు పుస్తకాలు మూలపారెస్తూ- ఇంతల్లోనే పిల్లలు స్కూలునుంచి వచ్చారు వాళ్ల మ్మకూడా వచ్చింది ఒరేయి సూర్యం, ఇవ్వాళ మొదటి అటకు లక్ష్మమ్మ సినీమాకు పుట్టుకతోనే వుందండి! ఇదేం అంతి ఘరవాలేదు-అన్నిపనులూ చేస్తుంది నీళ్లుకూడా తెస్తుంది అన్నాడు పంతులుగారు.

రాధ, గోడదాకాబల్లి, అక్కడనుంచి, తిన్నగా గదిలోకి వెళ్లిపోయింది—మరేం ఘరవాలేదు మీరు మరోలా అనుకోకండి నిజందాచి తరువాత విచారిస్తే ఏంలాభం? అందుకనేముందు, యీవిషయం మీకు చెప్తున్నాం యిందులో మోసం ఏమీలేదు అన్నిపనులూ చేయగలరు చదువుకుంది తెలివితేటలున్నాయి భగవంతుడు పెట్టి ఆ స్వల్ప లోపం మరేం అనర్థకంకాదు—పెళ్లి చేసుకున్న అనంతరం, తీరా విధిశాసనంవల్ల, ఏ అంగవైకల్యమేనా ప్రాప్తిస్తే ఏంచేస్తాం చెప్పండి? వదలేసుకుంటారూ? అన్నారు పంతులుగారు.

వచ్చిన పెళ్లివారు ఒక్కసారిగాలేచారు. చాల్లేవయ్యా, మహాధర్మప్రభువులు చెప్తున్నారే? మమ్మల్ని ఇలా అవమానిస్తారా? మూకంత గతిలేదనుకున్నావా? పాటపిల్ల అని తెలిసుంటే అసలు మేము చూసుకోడానికే రాకపోయేవాళ్ళం—చదువుకుంటే యెవడికి గావాలి? సంగీతంవస్తే ఎవడికి గావాలి? కాలూ చెయ్యీ కలిగి ఓపిగ్గా పదిమందికి వండి వడ్డించే మనిషి కావాలిగాని మూకుపదండి పదండి సిగ్గు సిగ్గు మోసపోయాం అనుకుంటూ వాళ్లు వెళ్లిపోయారు. కామేశ్వర్రావు పంతులుగారు తువ్వాలు తో కళ్లు తుడుచుకుంటూ, అలానే కుర్చీలో కూలబడ్డాడు. వాళ్లమ్మ కళ్లంట నీళ్లు పెట్టుకుంటూ లోపలికిపోయింది — అందరి ముఖాల్లోనూ, ఏదో ఆ వేదన! నిస్పృహా! ప్రతిఫలించాయి. నేను మరి చూడలేకపోయాను. లేచి తిన్నగా ఇంటికి వచ్చేశాను విధికృతం! ఎంత విచిత్రం! చంద్రుల్లో మచ్చలు, ఆ పిల్ల! ఆలోపం భగవంతుడు ఎలా పెట్టాడు? ఆమె జీవితం ఏంగావాలి? అనుకున్నాను ఆ రాత్రంతా రాధను గురించిన ఆలోచనే.

ఆమర్నాడు పాయింత్రం సూర్యం విషయాలన్నీ చెప్పాడు ఇంతకుముందు ఒకసారి ఇలాగే ఒక పెళ్లికొడుకువచ్చి చూసుకుని, పెళ్లిపోయాడనీ, ఇతడుకూడా, చూసుకుని తిరస్కరించి నా నా మాటలూ, అని వెళ్లిపడుంటల్ల, మరి ఇంకెవరూ రారనీ, మా రాధ పొట్టపిల్లనీ, కుంటిదనీ, అందయా అంటున్నారనీ, ఇంక మా రాధకు పెళ్లి అయే యోగం ఉందో లేదో, అని, నిరంతరం అమ్మా, నాన్నా కృశిస్తున్నారనీ — ఆ వేళ వాళ్లు నా మాటలూ, అని వెళ్లిపోయాక, అమ్మా, నాన్నా, నిద్రాహారాలు లేక కృశించిపోతున్నారనీ, రాధకూడా నిన్న భోంచెయ్యలేదనీ, దీనంగా, విచారంగా పడుకుందనీ, చెల్లాయిముఖం చూసినకొద్దీ, తన హృదయం, తరుక్కుపోతోందనీ కంటనీరు పెట్టుకున్నాడు సూర్యం

నా హృదయం ఒక్కసారి కంపించిపోయింది. ఆ పరిస్థితిలో, ఆ పేద సంసారం పడే ఆవస్థ నా హృదయాన్ని కలచివైచింది. రెండోపిల్లకూడా పెళ్లికి సిద్ధంగా వుంది. రాధకు పెళ్లయితే నేగాని, రెండోపిల్లకి పెళ్లి చెయ్యడానికి వీల్లేదు నిధిసంబంధం, ఒక కాలికి ఆ మాత్రం లోపం ఉన్నందువల్ల మరి ఆ పిల్ల జీవితం అంతేనా? నిజంగా రాధ యెంత తెలివితేటలైనదీ? ఎంత ఉన్నతాశయాలు కలది? కాని పూర్వజన్మసుకృతం? భగవంతుడామెను అలా పుట్టించాడు ఏం చేస్తుంది? జన్మతఆపాచ్చిన ఆ లోపంవల్ల తన కింక వివాహమే అవదనీ, రెండుసార్లు, రెండు సంబంధాలు చూసుకోవడానికివచ్చి, ఇలావెళ్లిపోవడంవల్ల, తినంటేఅందరికీ"సొట్ట" అనీ, "కుంటి" అనీ, ఒక చెడ్డ అభిప్రాయం యేర్పడిపోయిందనీ, తనకింక సంబంధాలు రావు అనీ, తనమూలంగా, అమ్మా, నాన్నా మనళ్ళంతి లేక అలమటిస్తున్నారనీ, అసలు తనీ ప్రపంచంలో పుట్టకపోయినా బాగుండేదనీ, తను జీవించి ఏమిలాభమనీ రాధ నిరంతరం, కృశింపజేసింది

ఒకనాటి పాయింత్రం జాలుగ్గంటలవుతుంది సూర్యం! సూర్యం,! అంటూ పడవలోకొచ్చాను! ఇంట్లో యెవరూ ఉన్నట్లు కూడాలేదు రెండోసారి గట్టిగా సూర్యం! అని పిలిచాను ప్రక్కగదితలుపు కొంచెం తెరవబడింది ఇంట్లోలేవండి - కాస్సేపటికి వస్తాడు కూర్చోండి అంది రాధ.

పాపం! తను ఎంతో సిగ్గుపడి వుంటుంది. ముఖం ఇవతలికి చూపలేదు జా వృదయం నీరయింది ధైర్యంగా నేనే సుమ్మందగ్గిరి పాపల్లాను రాధా! అన్నాను. ఆమె కళ్లనిండా నీళ్లు క్రమ్మినాయి. మాడ లేక పోయాను

గ్రహించాను రాధా? నీమనోవైకల్యాన్ని? కల కారణం నేను తెలుసుకొన్నాను. దీనికి నువ్వు విచారించ వలసరంలేదు. ప్రపంచంలో నిజంగా ప్రేమ అన్నది లేదు - నిజమైన ప్రేమవుంటే, అది ప్రతిఫలాన్ని ఆశించదు ఈ సంఘంలో సంస్కారంలేని, ఈ కలుషహృదయాల మధ్యనీబోటి అభాగ్యజీవులు ఎంతమందో కృశిస్తున్నారు కాలంకి అమాత్రం లోపంవున్న కారణంచేత విన్నెవరూ పెళ్లి చేసికోడానికి పూనుకోవడంలేదు. పిల్లకి నీ హృదయంతోగాని నీ తెలివితేటలతోగాని ఏమీ అవసరంలేదు. ఇటువంటివాళ్లు నీ శరీరాన్ని బాంధిస్తున్నారేగాని నీ హృదయాన్ని తెలుసుకోలేక పోతున్నారు. పిల్లకి కావలసిందల్లా, అడదాని అందం. యౌవనం. శరీరం అంతేకాని పిల్లకు సంస్కారంలేదు- ఇంతమాత్రానికి నీ జీవితం, బాధపడం అయిందని నీవు విచారించనక్కరలేదు-నువ్వు మరోలా అనుకోకుండావుంటే, నిన్ను పెళ్లి చేసికోడానికి నేను సిద్ధంగా ఉన్నాను నిన్ను నేను పెళ్లి చేసుకుంటాను. నీ హృదయాన్నే నేను ప్రేమిస్తున్నాను. రాధా? ఈ విషయం మీ నాన్నగారితో చెప్పు ఈ రాత్రి అన్నాను. కి. లేదే బాబూ కబురూ చెప్తావు కదూ? అన్నాను.. రాధ నా మాటలకి ఆశ్చర్యపోయి వుంటుంది-నిజంగానా? అంతటి భాగ్యమా నా జీవితంలో? మీలాంటివాళ్ళు ఇంకా ఉన్నారని నేనుకోలేదు. మీరు భగవత్స్వరూపులు - అంది రాధ. నేను వెళిపోయాను మరుసాడుఉదయమే కామేశ్వర్రావుపంతులుగారికి విషయం తెలిసింది. చలపతీ? నిజంగా అప్పుడాయన హృదయం ఎంత సంతోషిస్తుందంటావు-అనంతరం వారంరోజులకే, ఆ సొట్టపిల్ల రాధతో నా వివాహం అయింది. అప్పుడే రాధ కాపరానికి వచ్చి సంవత్సరం అయింది. చలపతీ! రాధ నిజంగా అద్భుతమైనపిల్ల? రాధను పెళ్లి చేసుకున్న తరువాతనే నా జీవితంచాటున నూతన అధ్యాయం ఆరంభించింది - ఇప్పుడు నా జీవితం ఎంతో శోభగావుంది. జీవితంలో ఏదో క్రొత్త వెలుగు కలిగింది - అన్నాడు విశ్వం

"విశ్వం" నువ్వు సాధారణ వ్యక్తివి కావురా? నిజమైన మానవహృదయం నీది - అంటూ వాణ్ణి కౌగలించుకొన్నాను - సంధ్యా కన్య కాగిట్లో భానుడుబందీ అయినాడు. ఇద్దరం లేచాం కొంతిసేపటికి - ఇంటిముఖం పట్టాం.. .. ..

(సమాప్తి)

ఓవల్ టిన్

రాత్రులు "గాఢనిద్ర" పట్టుటకు సహాయకారి

మరు రోజుకు నూతనశక్తి నిచ్చును

గారము, సహజము అయిన నిద్ర, ఆరోగ్యంగా వుండుటకు అవసరం. మీరు నిద్రించే టప్పుడు, మీ నరాలు విశ్రాంతి పొందుచూ మీకు శారీరక మానసిక శక్తులు వృద్ధిపొందుతాయి

"ఓవల్‌టిన్" అట్టి నిద్రవట్టడానికి సహాయపడును. మరురోజుకు నూతనశక్తి ఉత్సాహము నిచ్చును

ఆరోగ్యానికి "ఓవల్‌టిన్" చాల అవసరం కారణ మేమంటే, అది ప్రకృతిలోని శ్రేష్ఠమైన భోజన పదార్థాలు, పండిన బార్లీమాల్టు, శ్రేష్ఠమైన మీగడపాలు, ప్రత్యేకంగాతయారైన కోకోతో సహజమైన ఫాస్‌ఫైట్సు, విటమిన్లతో తయారైన పౌరము. అందువలన పొదువుగా వాడవచ్చును సుఖనిద్రకు. ఆరోగ్యాన్ని కాపాడుకోవేంతకు. ఈ దినమునుండే "ఓవల్‌టిన్" ప్రారంభించండి ఒకే ఒక "ఓవల్‌టిన్" కలుపుదాని కడే పాటి.

'OVALTINE'
ఓవల్‌టిన్
గాఢము, ప్రశాంతమైన నిద్రకు
ప్రపంచంలో పేరెన్నికగల పానీయము.
డిస్ట్రిబ్యూటర్లు:
(గహామ్స్ (లేడింగ్ కంపెనీ(ఇండియా) లిమిటెడ్